165

విషయము నెం. 54 :

రి.క.నెం.762/92/జి3,

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - సర్వే నెం .56/3 మరియు 56/4 రేసపువానిపాలెం గ్రామము నందు 30 అడుగుల రోడ్డు మార్పు చేయుట గూర్చి

---

ఏజెండా నోటు :

కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు సర్వే నం .56/3 మరియు 56/4 రేసపువానిపాలెం గ్రామము నందు 30 అడుగుల రహదారి మార్పు చేయుటకు, టౌన్ ప్లానింగు స్కీము రోడ్డును తీసివేయుటకుగాను, నగరపాలక సంస్థను కోరియున్నారు.

యిందు మూలముగా తెలియజేయునదేమనగా, ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన 30 అడుగుల రహదారి సం॥ నెం .56/3 మరియు 56/4 రేసపువానిపాలెంలో తీసివేయుటకు నగరపాలక పట్టణాభివృద్ధి సంస్థ కోరి యున్నది. యిదివరలో యిది ప్రభుత్వముచే అనుమతి పొందిన టి.పి.స్కీము రోడ్డు. 30 అడుగుల రహదారి చైతన్యనగర్ అనగా సర్వే నెం.56/3 మరియు 56/4 రేసపువానిపాలెం గ్రామమున ఉత్తర దిశ నుండి దక్షిణమునకు జాతీయ రహదారికి దక్షిణ దిశకు 40 అడుగుల సర్వీసు రోడునకు అనుకొని యున్నది.

శ్రీయుతులు టి.సీతారామరెడ్డి గారియొక్క స్థలము 30 అడుగుల రోడ్డులో పడియుండుట వలన, కోర్టులో దావావేసి యున్నారు. పైన చెప్పిన కోర్టు గొడవల వలన, సదరు లింకు రోడ్డు యొక్క పని ప్రారంభం కాలేదు.

చైతన్యనగర వాస్తవ్యులు సరియైన రహదారి లనందువలన చాలా బాధలు పడుచున్నట్లు తెలుపుచూ, నగరపాలక సంస్థ విశాఖపట్నం వారిని ఈ విషయమై సత్వర చర్యలు చేయవలసినదిగా కోరియున్నారు.

నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు మరియొక 30 అడుగుల రహదారి లింకు రోడ్డుకు గెడము అనుకొని వేయుటకు నిర్ణయించిరి. సదరు రోడ్డు విషయమై 15 అడుగుల స్థలంను శ్రీ టి.సుబ్బిరెడ్డి గారి స్థలం నుండి అనగా సర్వే నెం.56/3 మరియు 56/4 రేసపువానిపాలెం గ్రామం నుంచి ఉచితముగ తీసుకొనుటకు నిర్ణయించిరి. పైన చెప్పిన స్థలం ఉచితముగ యిచ్చుటకు నగరపాలక సంస్థను శ్రీ టి.సుబ్బిరెడ్డి గారు అంగీకారమును తెలియజేసి యున్నారు. తదుపరి ఆ స్థలంలో ఆకాశ హర్మ్యాలు కట్టుటకు అనుమతిని కోరి యున్నారు.

దయచేసి తిరిగి చూడుడు..2/-

:: - ::

ఈ విషయమై నగరపాలక సంస్థ, ఒక 15 అడుగుల స్థలంను ప్రభుత్వ పోరంబోకు నుండి మరియు 15 అడుగుల స్థలంను శ్రీ టి.సుబ్బిరెడ్డి గారి వద్ద నుండి తీసుకొని 30 అడుగుల రోడ్డును గెడ్డకు ఆనుకొని జాతీయ రహదారివైపు రోడ్డు వేయుటకు నగరాభివృద్ధి సంస్థ అనుమతిని కోరియున్నారు.

కావున ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారిని నగరపాలక సంస్థ నివేదికను మంజూరు చేయుమని కోరుచూ ఈ క్రింది షరతులు విధించుటకై కోరడమైనది.

నగరపాలక సంస్థ వారు 30 అడుగుల రోడ్డును వేయుటకు నూతన ఎలైన్మెంటు ప్రకారం మరియు గవర్నమెంటు గెడ్డ స్థలంను ఆక్రమిత దారులకు పారద్రోలుచు 30 అడుగుల రోడ్డును వేయవలసినదిగా నగరపాలక సంస్థను ఆదేశించడమైనది.

కావున పైన చెప్పిన విషయము నగరాభివృద్ధి సంస్థ ముందు ఆమోదము కోరడమైనది.